క్లుప్తంగా

క్రీడలతో మానసిక ఉల్లాసం

తెర్లాం: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని స్థానిక శాఖా గ్రంథాలయం లైబ్రేరియన్ సీహెచ్ కృష్ణమూర్తి అన్నారు. గ్రంథాలయం వద్ద విద్యార్థులకు గురువారం వివిధ రకాల ఆటలను ఆడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా సెలవుల సందర్భంగా విద్యార్థులు ఎక్కువగా గ్రంథాలయానికి పుస్తక పఠనానికి వస్తున్నారని, వీరికి పుస్తక పఠనంతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంపొందించేందుకు వివిధ రకాల ఆటలను ఆడిస్తున్నట్లు తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఆయన చెప్పారు.

సూక్ష్మ సేద్యానికి ప్రోత్సాహం

రేగిడి: సూక్ష్మ సేద్యానికి ప్రభుత్వ ఎంతో ప్రోత్సహిస్తోందని ఏపీఎంఐపీ పీడీ లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలో వన్నలి, చాటాయివలస గ్రామాల్లో సూక్ష్మ సేద్యం నిమిత్తం ప్రభుత్వం అందించిన స్ప్రింక్లర్ పైపుల వినియోగాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 50 శాతం రాయితీతో పైపులను అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వీఏఏ కెంబూరు శ్రీనివాసరావు, సర్పంచ్‌లు గార రమణ, కరణం గోవిందరావు, ఏపీఎంఐపీ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు



గాంధీనగర్‌లో కుంకుమ పూజలు చేపడుతున్న మహిళలు

రాజాం సిటీ: దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన దుర్గాదేవి మంటపాల వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో గురువారం కుంకుమ పూజలు నిర్వహించారు. గాంధీనగర్, సత్యనారాయణపురం, గురవాం, పొగిరి, తదితర గ్రామాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సేంద్రియ సస్యరక్షణ చర్యలు మేలు



డాక్టర్ వైఎస్సార్ పొలంబడిలో మాట్లాడుతున్న ఏడీ శ్యాంసుందర్

బొబ్బిలి: వరి చేలలో చీడపీడలు ఆశించినపుడు సేంద్రియ విధానంలోని సస్యరక్షణ చర్యలు మేలని వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాం సుందర్ అన్నారు. కారాడ, అలజంగి క్లస్టర్ పరిధిలో డాక్టర్ వైఎస్సార్ పొలంబడిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. వ్యవసాయ శాఖ సిబ్బంది, ఆర్‌బీకేల సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

సక్రమంగా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ



అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న సూపర్‌వైజర్ నూకాలమ్మ

రేగిడి: అంగన్‌వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నూకాలమ్మ అన్నారు. మండలంలోని అంబఖండి గ్రామంలో గల నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు అందిస్తున్న వైఎస్సార్ పోషణ, బాలామృతం, తదితర సామగ్రిపై ఆరా తీశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చోడి సాగుతో లాభాలు మెండు

రేగిడి: ప్రస్తుతం రాగి పిండికి డిమాండ్ ఉందని.. రైతులు రాగులు (చోడి) సాగు చేయడం వల్ల అధిక లాభాలు ఆర్జించవచ్చని మండల వ్యవసాయాధికారి జి. మురళీకృష్ణ అన్నారు. మండలంలోని పారంపేట రైతుభరోసా కేంద్రం వద్ద రైతులకు రాగి పంటపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను సాగుకు ఎంపిక చేసుకోవడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని వెల్లడించారు. కార్యక్రమంలో పలు ఆర్‌బీకేలకు చెందిన విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సంఘ కార్యదర్శిగా శంకరరావు

బొబ్బిలి: ఏపీ విద్యుత్ ఉద్యోగుల సంఘం బొబ్బిలి శాఖ కార్యదర్శిగా అల్లు శంకరరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు రాష్ట్ర కార్యదర్శి బలగ సాయికృష్ణ విలేకర్లకు తెలిపారు. గురువారం పట్టణంలోని ఎన్‌జీఓ హోంలో జరిగిన ఈ ఎన్నికలో పలువురు విద్యుత్ ఉద్యోగులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే వైద్యసేవలు

ప్రజారోగ్యమే మహాభాగ్యంగా రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలకు మంచి స్పందన లభిస్తోంది. గురువారం పలుచోట్ల నిర్వహించిన శిబిరాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి మందులు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్



రామభద్రపురం: కోటశిర్లాంలో జగనన్న ఆరోగ్య సురక్ష విజయోత్సవంలో కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, వైద్యాధికారులు



బొబ్బిలి: కలువరాయిలో వృద్ధురాలికి కంటి అద్దాలను సరిచూస్తున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు



బొబ్బిలి: పట్టణంలోని 4, 29 వార్డుల ఆరోగ్య శిబిరాల్లో మందుల కిట్‌ను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు



తెర్లాం: ఆమిటిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రోగులకు బీపీ, సుగర్ తనిఖీలు చేస్తున్న వైద్య సిబ్బంది



రామభద్రపురం: కోటశిర్లాంలో జగనన్న ఆరోగ్య శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది



రాజాం: దోసరిలో జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు అందిస్తున్న ఎంపీపీ లావేటి సులోచన, జెడ్పీటీసీ సభ్యుడు నర్సింహులు, తదితరులు



సంతకవిటి: గరికిపాడు ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రిజిస్ట్రేషన్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రవికుమార్



రేగిడి: జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు అందిస్తున్న సర్పంచ్ రవిబాబు, తహసీల్దార్ సుదర్శనరావు, తదితరులు



బాడంగి : మండలం గొల్లాదిలో ఆరోగ్య సురక్ష శిబిరానికి హాజరైన ప్రజలు

ఆకట్టుకున్న సంగీత కచేరి

రాజాం: పట్టణంలోని పోలిపల్లి పైడితల్లి అమ్మవారి ఆలయం వద్ద గురువారం నిర్వహించిన సంగీత కచేరి ఆకట్టుకుంది. ధర్మప్రచార కార్యక్రమాల్లో భాగంగా గానకచేరి నిర్వహించినట్లు ఆలయ ఈఓ బీవీ మాధవరావు తెలిపారు. ఈ సందర్భంగా కనకమహాలక్ష్మి ఆలపించిన భక్తి గీతాలు అలరించాయి. అనంతరం కళాకారులను నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వాకచర్ల దుర్గాప్రసాద్, ఆలయ అర్చకులు వేమకోటి సూర్యనారాయణశర్మ, కమిటీ సభ్యులు సలాది తులసీరావు, వెంపల లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

కొప్పరవలసలో నిత్యాన్నదానం

వంగర:

మండల పరిధి కొప్పరవలసలో సత్యసాయి భక్తుల ఆధ్వర్యంలో నిత్యాన్నదాన కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. గ్రామంలో గుర్తించిన నిరుపేద వృద్ధులు, పేదలకు ప్రతి రోజూ క్యారేజీల ద్వారా భోజనం పంపిస్తామని సత్యసాయి భక్తులు తెలిపారు. కార్యక్రమంలో తూముల గౌరునాయుడు, సిరిపురం జగన్నాథంనాయుడు, సాదెం వెంకటరమణ, మెరగల ఠాగూర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



పేదలకు క్యారేజీలతో భోజనం అందిస్తున్న సత్యసాయి భక్తులు

భూముల రీసర్వేను పరిశీలించిన తహసీల్దార్



పాల్తేరులో భూముల రీసర్వే పనులను పర్యవేక్షిస్తున్న తహసీల్దార్

బాడంగి: మండలంలో మూడో విడతగా ప్రారంభమైన భూముల రీసర్వే పనులను తహసీల్దార్ అజు రఫీజాన్ గురువారం పరిశీలించారు. మండలంలోని పాల్తేరు గ్రామంలో జరుగుతున్న రీసర్వే పనుల తీరును స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో తొలి రెండు విడతలలో 21 గ్రామాల్లో రీసర్వే పూర్తయిందని తెలిపారు. మండలంలో మొత్తంగా 29 రెవెన్యూ గ్రామాలు ఉండగా 23వ గ్రామంగా పాల్తేరులో రీసర్వే గ్రౌండ్ ట్రూథింగ్ పనులు ప్రారంభమైనట్టు చెప్పారు. ఈ గ్రామంలో మొత్తం 3,700 ఎకరాల్లో రీసర్వే నిర్వహించాల్సి ఉందన్నారు. ఆయన వెంట మండల సర్వేయరు సాయికుమార్, రీసర్వే హెచ్‌డీటీ తులసీ రామకృష్ణ, వీఆర్‌ఓ సురేష్, సిబ్బంది ఉన్నారు.

ఆపద్బాంధవుడు వైఎస్సార్

• 108 అంబులెన్స్ జిల్లా మేనేజర్ నజీర్ హుస్సేన్

రామభద్రపురం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 108 అంబులెన్స్‌లు ఏర్పాటు చేసి ఆ వాహనాల ద్వారా ఎంతో మంది ప్రాణాలు కాపాడి ఆపద్బాంధవుడిగా చరిత్రలో నిలిచిపోయారని 108 అంబులెన్స్ జిల్లా మేనేజర్ నజీర్ హుస్సేన్ అన్నారు. మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ వాహనాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. వాహనంలో ఏర్పాటు చేసిన గుండెకు షాకిచ్చే పరికరం, వెంటిలేటర్, మోనటరీ, సిరంజి పంప్, ఇన్ ఫ్యూజర్ పంప్, మల్టీ పారా మేనటర్ వంటి పరికరాల పనితీరును పరిశీలించారు. రికార్డులు నిర్వహణ, వాహన చోదకుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి సెప్టెంబర్ వరకు 28,226 గర్భిణులు, పోయిజన్, ఏనిమల్ బైట్, కెమోథెరిఫీ, డయాలిసిస్, సూసైడ్ వంటి వివిధ రకాల అత్యవసర కేసులను మెరుగైన వైద్య కోసం పెద్దాస్పత్రులకు తరలించామని తెలిపారు. ఏ ప్రమాదం జరిగినా 108 వాహన సేవలు వినియోగించుకోవాలని కోరారు.



108 అంబులెన్స్‌లో రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎం నజీర్ హుస్సేన్

మహా చండీదేవి అవతారంలో దాడితల్లి అమ్మవారు



చండీ దేవి అవతారంలో దాడితల్లి అమ్మవారు

బొబ్బిలి: పట్టణ పరిధిలోని గొల్లపల్లిలో గల దాడితల్లి అమ్మవారు దసరా నవరాత్రి మహోత్సవ అలంకరణల్లో భాగంగా మహా చండీ అవతారంలో గురువారం దర్శనమిచ్చారు. పురోహితులు అమ్మవారిని అలంకరించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.

బ్యాంకు బీమా అందజేత



చెక్కును అందజేస్తున్న రీజనల్ మేనేజర్ మరియు సిబ్బంది

బొబ్బిలి: మండలంలోని దిబ్బగుడ్డివలసలో ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన మరడ అప్పలనాయుడు కుటుంబ సభ్యులకు రూ.10లక్షల బీమా చెక్కును ఏపీజీవీబీ రీజనల్ మేనేజర్ రామకృష్ణ రాజు గురువారం అందజేశారు. ఆర్థిక అక్షరాస్యత–అవగాహన కార్యక్రమాన్ని ఈ సందర్భంగా నిర్వహించి బీమా ప్రీమియం చెల్లింపులు, రుణాలు ఇతర బ్యాంకు పథకాలను వివరించారు. బొబ్బిలి శాఖ మేనేజర్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో రక్తహీనత నివారణ

తెర్లాం:

గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో తలెత్తే రక్తహీనత వ్యాధి నివారణకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టికాహారం ఎంతగానో దోహదపడుతుందని ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ అన్నారు. మండలంలోని ఆమిటి గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం వద్ద ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను హెచ్‌డీటీ భాస్కరరావు, గ్రామ సర్పంచ్‌తో కలిసి ఎంపీడీఓ తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా సచివాలయం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు చిరు ధాన్యాలతో తయారు చేసిన వివిధ రకాల పిండి వంటలు, ఆకుకూరలు, కాయగూరలు పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి హాజరైన రోగులు, ప్రజలకు అంగన్‌వాడీ కార్యకర్తలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, సచివాలయ కార్యదర్శి హరి, ఐసీడీఎస్ లోచర్ల సెక్టార్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

సంక్షిప్తంగా...

నేడు వాల్తేరులో 'గడప గడపకు...'

సంతకవిటి: మండలంలోని వాల్తేరులో శుక్రవారం మధ్యాహ్నం 4 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ గురుగుబెల్లి స్వామినాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

మగ్గూరులో అన్నదానం



అన్నదానంలో పాల్గొన్న భక్తులు

వంగర: మండల పరిధిలోని మగ్గూరులో దుర్గాదేవి శరన్నవరాత్రులు పురస్కరించుకుని భవానీ భక్తులు గురువారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మెట్టమగ్గూరు, ఓనెమగ్గూరు గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ప్రసాదం స్వీకరించారు.

వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు

రాజాం సిటీ: పట్టణంలోని మల్లికార్జునకాలనీలో గల వృద్ధాశ్రమానికి రేగిడి మండలం శిర్లాం గ్రామానికి చెందిన జామి ఆదిశేషగిరిరావు గురువారం నిత్యావసర సరుకులు అందజేశారు. తన నాన్నమ్మ రాములమ్మ ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని తనవంతు సాయంగా సరుకులు అందజేసినట్లు ఆదిశేషగిరిరావు చెప్పారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకుడు పి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

భవానీ భక్తుల పూజలు



కారాడలో భవానీ భక్తుల పూజలు

బొబ్బిలి: మండలంలోని కారాడలో దుర్గాదేవి పెండాల్ వద్ద భవానీ భక్తులు పూజలు నిర్వహించారు. గురువారం సాయంత్రం నిర్వహించిన పూజా కార్యక్రమాల అనంతరం భక్తి గీతాలాపన చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

మహా చండీయాగం



కారాడలో భవానీ భక్తుల పూజలు

బొబ్బిలి: పట్టణంలోని బంగారమ్మ తల్లి ఆలయంలో మహా చండీ యాగం గురువారం నిర్వహించారు. అమ్మవారిని ఈ సందర్భంగా సుందరంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పత్ర ద్రావణాల తయారీపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

రాజాం: మండలంలోని పొగిరిలో పత్ర ద్రావణాల తయారీపై ప్రకృతి వ్యవసాయం ఎల్–1 రమాదేవి గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రకృతిలో లభించే జిల్లేడు, తూటికాడ, వేపాకు, కానుగ, తదితర ఆకులతో కషాయం తయారీపై వివరించారు. ఈ ద్రావణాన్ని వరి పంటకు వేయడం వల్ల తెగుళ్లను అరికట్టవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనీ కిరణ్‌కుమార్, ఐసీఆర్‌పీ వై.నిర్మల, భారతి, రైతులు పాల్గొన్నారు.

తూటికాడ కషాయం తయారీపై..

రేగిడి: మండలంలోని చిన్నయ్యపేటలో తూటికాడ కషాయంపై ప్రకృతి వ్యవసాయం ట్రైనింగ్ మాస్టర్ కిరణ్‌కుమార్ రైతులకు అవగాహన కల్పించారు. పంటపొలాల్లో తూటిఆకులతో కషాయం తయారుచేసి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులను వినియోగించాలన్నారు. తూటికాడ కషాయం వల్ల సుడిదోమతో పాటు పలు రకాల తెగుళ్లను నివారించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ గౌరీశ్వరరావు, ఐసీఆర్‌పీ శ్రీదేవి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



రేగిడి: తూటికాడ కషాయాన్ని తయారు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది



తూటికాడ కషాయం తయారు చేయడాన్ని నేర్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

తూటికాడ కషాయంతో దోమపోటుకు చెక్

తెర్లాం: మండల రైతాంగం ఖరీఫ్ సీజన్‌లో సాగు చేస్తున్న వరి పంటను ఆశించే దోమపోటును నివారించేందుకు తూటికాడ కషాయం ఎంతగానో దోహదపడుతుందని ఏఓ జి.సునీల్‌కుమార్, ప్రకృతి వ్యవసాయం పూనువలస క్లస్టర్ మండల యాంకర్ ఆర్నేపల్లి సింహాద్రినాయుడు అన్నారు. మండలంలోని అరసబలగ గ్రామంలో గురువారం తూటికాడ కషాయం తయారీపై రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరిలో కనిపించే దోమపోటుకు రసాయనిక ఎరువులు వినియోగించవద్దని, తక్కువ ఖర్చుతో తయారయ్యే తూటికాడ కషాయాన్ని తయారు చేసుకొని దానిని పంటపై పిచికారీ చేస్తే మంచి ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం మండల సీఆర్‌పీలు రమాదేవి, భారతి తదితరులు పాల్గొన్నారు.

'నాడు - నేడు' పనులు వేగవంతం

రేగిడి: రెండో విడత 'నాడు - నేడు' పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ శ్యామలాకుమారి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దసరా సెలవుల్లో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పాఠశాలల వారీగా పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్వశిక్షాభియాన్ డీఈఈ కిషోర్, ఎంఈఓలు ఎంవీ ప్రసాదరావు, బి. ఎరకయ్య, ఏఈ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఇరువాడలో ఊసరవిల్లి కనువిందు..

వంగర: మండల పరిధిలోని ఇరువాడలో ఊసరవిల్లి గురువారం కనువిందు చేసింది. గ్రామ సమీపంలోని ఎర్రమ్మబంద చెరువు వద్ద రహదారిపై ఉన్న ఊసరవిల్లిని రైతులు, ప్రజలు గమనించారు. కొంత సమయానికి తన రంగు, రూపం మారడంతో అందరూ ఆసక్తి చూశారు. అనంతరం దానిని పట్టుకుని సమీప పొలాల్లో విడిచిపెట్టారు.



రంగులు మార్చిన ఊసరవిల్లి